నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**యూఎస్ఎస్ సోమర్‌సెట్**

భారత నేవీ, యూఎస్ నేవీ 'టైగర్ ట్రయంఫ్-24' పేరుతో విన్యాసాలు మార్చి 18 నుంచి 30 వరకు విశాఖపట్నం, కాకినాడలో నిర్వహించారు. ఈ విన్యాసాల్లో బాహుబలి నౌకగా పేరొందిన అమెరికాకు చెందిన 'యూఎస్ఎస్ సోమర్‌సెట్' నౌక పాల్గొన్నది. ఈ నౌకలో 25 భారీ యుద్ధ ట్యాంకర్లు, 4 యుద్ధ హెలికాప్టర్లు ఉండగా, వెయ్యి మంది సిబ్బంది ఉంటారు. ఈ నౌకను 2011, సెప్టెంబర్ 11న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన ఉగ్రదాడిలో మరణించిన 93 మంది స్మారకంగా నిర్మించారు. దీన్ని 2012, ఏప్రిల్ 14న ప్రారంభించారు. దీంతో పాటు ఈ విన్యాసాల్లో ఐఎన్ఎస్ జలాశ్వ, ఐఎన్ఎస్ కేసరి, ఐఎన్ఎస్ ఐరావత్, యూఎస్‌కు చెందిన యూఎస్ఎస్ హాల్సే పాల్గొన్నాయి.

# తుఫానులకు కారణమయ్యే అల్పపీడన ప్రదేశాలు ఎక్కడ ఉంటాయి?

**1. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు పెరుగుతున్న స్థాయి గ్రీన్‌హౌస్ ప్రభావాన్ని ఏమంటారు?**
1) బయోమాగ్నిఫికేషన్
2) జీవ అవరోధకం (బయోడీగ్రేడేషన్)
3) మంచుతో కప్పిన అంశం
4) గ్లోబల్ వార్మింగ్ (భూగోళపు వేడి)

**2. వర్షపాతాన్ని మెరుగుపరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం?**
1) హరితహారం 2) మిషన్ భగీరథ
3) మిషన్ కాకతీయ 4) అన్నీ సరైనవే

**3. భూమిపై నివసించే జీవరాశులకు ఓజోన్ పొర వల్ల కలిగే ఉపయోగం ఏమిటి?**
1) వాతావరణంలోని హానికర వాయువులు నిర్వీర్యమయ్యేలా చేస్తుంది
2) జీవరాశులకు ఆక్సిజన్ అందడానికి ఆధారంగా పని చేస్తుంది
3) భూమిపై కార్బన్, నైట్రోజన్ వలయాలను ఏర్పరుస్తుంది
4) సూర్యుని నుంచి వెలువడే హానికర అతినీల లోహిత ధార్మిక కిరణాల నుంచి సంరక్షిస్తుంది

**4. ఎల్‌నినో అనే పదం కింది వాటిలో దేనికి సంబంధించింది?**
1) ఆస్ట్రాలజీ 2) మెటీయోరాలజీ
3) జువాలజీ 4) ఆరాధన

**5. కింది వాటిలో సరిగా జతకానిది ఏది?**
1) నవధాన్య ఉద్యమం- వందనా శివ
2) నర్మదా బచావో ఆందోళన్- మేధా పాట్కర్
3) కుడంకుళం పోరాటం- ఉదయ్ కుమార్
4) చిప్కో ఉద్యమం- నంజుండప్ప

**6. నీరు లభ్యమయ్యే వాటిని గుర్తించండి?**
1) వర్షం, రేవు, నీటి ఊట
2) మురుగునీరు పారుదల వ్యవస్థ, సరస్సు, చెరువు
3) నీటి ఊట, వర్షం, చెరువు, మడుగు

**7. కింది వాటిలో సహజ విపత్తులు ఏవి?**
ఎ. అటవీ నిర్మూలన బి. కార్చిచ్చు
సి. న్యూక్లియర్ విస్ఫోటనం డి. మెరుపులు
1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి

**8. భారతదేశంలో అతిపెద్ద మడ (మాంగ్రూవ్స్) అడవులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1) ఒడిశా 2) ఆంధ్రప్రదేశ్
3) పశ్చిమబెంగాల్ 4) తమిళనాడు

**9. వాతావరణంలోని ఏ పొర ఏకరూప సమాంతర ఉష్ణోగ్రతను కలిగి ఉంటుంది?**
1) ఎక్సో ఆవరణం 2) ట్రోపో ఆవరణం
3) స్ట్రాటో ఆవరణం 4) ట్రోపోపాజ్

**10. భారతదేశంలో షెల్ గ్యాస్ నిల్వలు ముఖ్యంగా ఏ రాష్ట్రాల్లో లభిస్తాయి?**
1) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్
2) హర్యానా, పంజాబ్ 3) హిమాచల్‌ప్రదేశ్
4) ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్

**11. 'ఎర్త్ అవర్'ను ఎవరు నిర్వహిస్తారు?**
1) వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్
2) ఐక్యరాజ్యసమితి పర్యావరణ పథకం
3) యునెస్కో 4) ప్రపంచ బ్యాంక్

**12. తెలంగాణలోని ఖనిజ ఆధారిత పరిశ్రమలో కింది వాటిలో ఏ రంగం ఆధిపత్యాన్ని కలిగి ఉంది?**
1) స్పాంజ్ ఐరన్ ప్లాంట్లు 2) సిమెంట్ ప్లాంట్లు
3) గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ యూనిట్లు
4) రెడీమిక్స్ కాంక్రీట్ యూనిట్లు

**13. ఏ పంచవర్ష ప్రణాళికలో మొదటిసారి విపత్తు నిర్వహణపై పూర్తి అధ్యాయం ఉంచారు?**
1) 8 2) 9 3) 10 4) 11

**14. కింది వాటిని జతపర్చండి.**

| | | |
|---|---|---|
| 1. ఉపశమనం | ఎ. ఎలా స్పందించాలనే ప్రణాళిక | 1) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి |
| 2. సంసిద్ధత | బి. విపత్తు ప్రభావాలను తగ్గించడం | 2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి |
| 3. ప్రతిస్పందన | సి. సమాజాన్ని సాధారణ స్థితికి తీసుకురావడం | 3) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ |
| 4. పునర్నిర్మాణం | డి. విపత్తు వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించే ప్రయత్నాలు | 4) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి |



**15. కింది వాటిలో రైలు ప్రమాదాల నివారణ చర్య కానిది ఏది?**
1) వాటర్‌షెడ్ నిర్మాణాలను సరైన ప్రదేశాల్లో చేపట్టడం
2) కాలం చెల్లిన పట్టాలు, వంతెనలు, గేర్లను పునరుద్ధరించడం
3) ఆ రైలు కోడ్‌లలో అగ్నిప్రమాదాలు పసిగట్టే విద్యుత్ ఉపకరణాలు, నియంత్రకాలు ఏర్పాటు చేయడం
4) రైలు లెవల్ క్రాసింగ్‌ల వద్ద వంతెనలపై కింద రహదారులు నిర్మించడం

**16. కింది వాటిని జతపర్చండి.**

| | |
|---|---|
| 1. డాప్లర్ రాడార్ | ఎ. వాతావరణంలోని వివిధ రసాయనాల గాఢత అంచనా |
| 2. అల్ట్రాసౌండ్ రాడార్ టైట్‌గేజ్ | బి. నేల స్వభావం |
| 3. లిడార్ | సి. గాలి వేగం, దిశ |
| 4. ఎయిర్‌బోర్న్ లిడార్ | డి. సముద్ర మట్టం, సముద్ర తరంగాల దిశ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 2) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**17. తెలంగాణ జోన్లలో సగటు వార్షిక వర్షపాతం ఆధారంగా కింది వాటిని పరిశీలించండి.**
ఎ. ఉత్తర తెలంగాణ జోన్ - 900 మి.మీ. నుంచి 1150 మి.మీ.
బి. మధ్య తెలంగాణ జోన్ - 800 మి.మీ. నుంచి 1150 మి.మీ.
సి. దక్షిణ తెలంగాణ జోన్ - 700 మి.మీ. నుంచి 1050 మి.మీ.
**సరైన జతలను ఎంపిక చేయండి?**
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**18. కింది రంగాల్లోని రహదారుల్లో ఏ రంగానికి సంబంధించినవి భారతదేశంలో అత్యధికంగా ఉన్నాయి?**
1) రోడ్లు, భవనాల విభాగం
2) జాతీయ హైవే రహదారుల విభాగం
3) పంచాయతీ రాజ్ విభాగం
4) రాష్ట్ర హైవే రహదారుల విభాగం

**19. రోజులు, నెలలు, సంవత్సరాల తరబడి కొనసాగే విపత్తు ఏది?**
1) బలహీనమైన విపత్తు 2) నిదానంగా సాగే విపత్తు
3) బలమైన విపత్తు 4) వేగంగా వచ్చే విపత్తు

**20. భూకంపాలు సంభవించడానికి కారణమయ్యే పలకల కదలికలు ఏ ఆవరణంలో జరుగుతాయి?**
1) లిథోస్పియర్ 2) స్ట్రాటోస్పియర్
3) అస్తినోస్పియర్ 4) క్రోమోస్పియర్

**21. ప్రస్తుతం దేశంలో ప్రాచుర్యంలోని డ్రిప్ ఇరిగేషన్ దేని ఆధారంగా వచ్చింది?**
1) మేఘాలయలోని వెదురు బొంగుల సేద్యం
2) త్రిపుర రాష్ట్రంలోని సేద్యపు పద్ధతి
3) మణిపూర్‌లోని వాటర్‌షెడ్ పద్ధతి
4) అసోంలోని సేద్యపు విధానం

**22. 1977 ఉప్పెన వల్ల అధిక నష్టం కలగడానికి కారణం?**
1) ముందస్తు హెచ్చరిక వ్యవస్థ లేకపోవడం
2) ప్రభుత్వ వైఫల్యం
3) అది భయంకర తుఫాన్ 4) అధిక వర్షపాతం

**23. భూకంప తీవ్రతగల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?**
1) ఐసోడిస్మల్ 2) ఐసోసీస్మల్
3) ఐసోసోనిక్ 4) ఐసోథార్మిక్

**24. బయోమ్ అంటే?**
1) భూఉపరితల భాగం
2) ప్రాణుల విసర్జన పదార్థాలు
3) వృక్ష, జంతు జాతులుండే భాగం
4) భూమిపై గల నీరు

**25. హిమాలయాల నుంచి అరాకాన్ యోమా వరకు గల ప్రాంతంలో భూకంపాలు రావడానికి కారణం?**
1) పసిఫిక్ భూపటలం, ఇండియన్ భూపటలం ఢీకొనడం
2) ఇండియన్ భూపటలం, టిబెట్ భూపటలం ఢీకొనడం
3) యురేషియా భూపటలం, టిబెట్ భూపటలం ఢీకొనడం
4) గంగ, బ్రహ్మపుత్ర నదులపై ఆనకట్టలు నిర్మించడం

**26. విపత్తు నిర్వహణకు ఏది అత్యంత అవసరం?**
1) చురుకైన ముందస్తు వ్యూహం
2) ప్రతిస్పందన వ్యూహం
3) ఏది అవసరమైతే ఆ వ్యూహం
4) ఏ వ్యూహం అవసరం లేదు

**27. ఒండ్రు నేలలు ఎందుకు సారవంతంగా ఉంటాయంటే?**
1) అత్యధిక హ్యూమస్ కలిగి ఉంటాయి
2) అధిక సున్నపురాయిని కలిగి ఉంటాయి
3) మొక్కలు గ్రహించే అత్యంత సూక్ష్మ ఖనిజ రేణువులను కలిగి ఉంటాయి
4) వీటిలో మూడు పంటలు పండించవచ్చు

**28. భారత్‌లో తుఫానులకు కారణమయ్యే అల్పపీడన ప్రదేశాలు సాధారణంగా ఎక్కడ ఉంటాయి?**
1) అండమాన్, నికోబార్ దీవులు
2) మారిషస్ 3) మాల్దీవులు
4) ఆస్ట్రేలియా

**29. కింది వాటిలో ఏది సుస్థిర సాగు పద్ధతి కాదు?**
1) వెంట వెంటనే ఒకే పంట సాగు
2) బహుళ పంటల సాగు
3) అంతర పంటల సాగు 4) కాంటూరు సాగు

**30. విపత్తు నిర్వహణలో ప్రజలు అమలుచేయగలిగే ఆదర్శ ఆకస్మిక ప్రణాళికలో ఏం ఉండాలి?**
1) సాంకేతిక వివరణతో కూడిన ఒక శాస్త్రీయ పద్ధతి
2) ఫ్లో పటాలతో కూడిన ఒక కంప్యూటర్ నమూనా
3) సరళమైన భాషలో ఉండి ప్రాథమిక సమాచారం, దశల వారీగా చేయాల్సిన పనులు ఉండాలి
4) విపత్తు సంభవించినప్పుడు ప్రజలు తమకు తామే ప్రణాళిక వేసుకొనే అవకాశం కల్పించాలి

**31. భూమిపై ఓజోన్ ($O_3$) పొరకు అతిపెద్ద రంధ్రం ఏ ప్రాంతంలో ఏర్పడింది?**
1) ఆర్కిటిక్ ప్రాంతం
2) అంటార్కిటికా ప్రాంతం
3) భూమధ్యరేఖా ప్రాంతం 4) ఉత్తర అమెరికా

**32. తీరం దగ్గర ఉన్న యాత్రికునికి రాబోయే సునామీ గురించి ఉపయోగపడే హెచ్చరిక ఏది?**
1) దూరం నుంచి కనిపించే పోటు (ముందుకు చొచ్చుకు వచ్చే సముద్రం)
2) నీరు బాగా లోపలికి లాగబడి, సముద్రంలోని అంత ర్భాగం నేల బయటపడేటట్లు వెనుకకు వెళ్లిన సముద్రం
3) సముద్ర నీటి మట్టంలో తీవ్ర హెచ్చు తగ్గులు
4) ముందుకు దూసుకొని వస్తున్న సముద్ర పోటు గురించి అరిచి చెప్పే పడవ వాడు

**33. ఒక నేలలో జిప్సం లేక గంధకం కలిపితే ...**
1) నేలలో లవణ సాంద్రత పెరుగుతుంది
2) నేలలో లవణ సాంద్రత తగ్గుతుంది
3) లవణ సాంద్రతలో మార్పు ఉండదు
4) నేల పక్వం తగ్గుతుంది

**34. కరువు పరిస్థితి పరిశీలన, నిర్వహణకు భారత ప్రభుత్వ నోడల్ మంత్రిత్వ శాఖ ఏది?**
1) నీటి వనరుల మంత్రిత్వ శాఖ
2) వ్యవసాయ మంత్రిత్వ శాఖ
3) పర్యావరణ, అటవీ శాఖ
4) శాస్త్రీయ, సాంకేతిక శాఖ

**35. భారతదేశంలో ఏ తెగకు చెందిన వ్యక్తులు రాజు సైనికులు చెట్లను నరకకుండా, చెట్లను కౌగిలించుకొని ప్రాణాలు కోల్పోయారు?**
1) కోల్ జాతి వారు 2) ఖోండ్ జాతి వారు
3) భట్టు జాతి వారు 4) బిష్ణోయిలు

**36. భారతదేశం కరువు దేనితో ముడిపడి ఉంది?**
1) రుతుపవనాలు 2) వరదలు
3) ఎడారి 4) జనాభా

**37. విపత్తు నివారణ కోసం యూఎన్‌వో ఆమోదించిన ప్రస్తుత విపత్తు నివారణ ఫ్రేమ్‌వర్క్ ఏది?**
1) సెండాయి ఫ్రేమ్‌వర్క్ 2) హ్యూగో ఫ్రేమ్‌వర్క్
3) క్యోటో ఫ్రేమ్‌వర్క్ 4) షాంగాయి ఫ్రేమ్‌వర్క్

**38. సాగుకు యోగ్యమైన భూమి విస్తీర్ణంలో ప్రపంచ దేశాల్లో భారతదేశపు స్థానం ఎంత?**
1) 1 2) 2 3) 3 4) 4

**39. దేశంలో కింది ఏ దుర్ఘటనకు అవకాశం తక్కువగా ఉంది?**
1) తుఫాన్ 2) టోర్నడో
3) భూకంపం 4) వరదలు

**సమాధానాలు**
1-4, 2-1, 3-4, 4-2, 5-4, 6-4, 7-2, 8-3, 9-3, 10-1, 11-1, 12-3, 13-3, 14-1, 15-1, 16-2, 17-1, 18-3, 19-2, 20-3, 21-1, 22-1, 23-2, 24-3, 25-3, 26-1, 27-3, 28-1, 29-1, 30-3, 31-2, 32-2, 33-2, 34-2, 35-4, 36-1, 37-1, 38-2, 39-2,

**జి గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఏకేఎస్ ఐఏఎస్ ఇన్‌స్టిట్యూట్
అశోక్‌నగర్, హైదరాబాద్
9966330068

